సంపుటము 1] # నవంబరు 1914 [సంచిక 5

బాలమిత్ర

దీపము



తండ్రి కుమారుడు

కు॥ నాయనగారూ!— ఈ వెలుగుచున్న దీపము ఎందుకండీ.

తం॥ పుత్రా!— ఈ దీపము లేకపోయినచో రాత్రులయందు మనము ఏవస్తువును చూడలేము :—

కు॥ నాయనగారూ!— ఇది ఎట్లు వెలుగుచున్నది?

తం॥ కుమారా!—దీపములో నూనెపోసి వత్తివేసిన వెలుగును.—

కు॥ [illegible] నాయనగారూ [illegible] ప్రకాశించుచున్న [illegible] ఎందుకండీ?

త॥ లాంతరు లేకపోయిన గాలికి దీపము ఆరిపోవును.

కు॥ అయితే, నాయనగారూ—దీపమును గూర్చి అంతయు నాకు చెప్పండీ?

త॥ కుమారా!— దీపము లేకపోయిన రాత్రులయందు మనము ఏవస్తువునైన చూడజాలము, ఏపనియు చేయజాలము, దీపమువలన రాత్రులయందు మనపనులను జక్కపెట్టుకొనగలము. అదియు-గాక దీపముయొక్క వెలుగు చేత రాత్రులయందు విషపురుగులనుండి తప్పించుకొన గలము:—

కు॥ అయితే, నాయనగారూ-దీపమునుంచి నాకు ఒక పాఠమును నేర్పెదరా?

త॥ కుమారా! — చెప్పెదను వినుము:—

దీపము - అనగా - మనుష్యులున్ను, నూనె - యనగా- దేవుని యొక్క ఆత్మయున్ను, వెలుగు అనగా - ఆయనయొక్క బోధ యునై యున్నది. గాలి అనగా - సాతానున్ను, లాంతరు - అనగా దేవునియొక్క దూతలున్ను అయియున్నారు.

కు॥ ఏమిటండీ, నాయనగారూ—నాకు ఏమియు తెలియలేదండీ?

త॥ మనుష్యులయొక్క హృదయములనే దీపములో, ఆత్మ యను నూనెనుపోసి, బోధ యను వెలుగును ఇచ్చు చుండగా సాతాను అనే గాలివచ్చి మనయొద్ద నుంచి

ఆయన వాక్యమును తీసికొని పోవుటకు ప్రయత్నించుచుండును. అప్పుడు దేవుని దూతలవేలాంతరు సాతానును మనయొద్దకు రాకుండగా దేవుడు కావలియుంచును.

కు॥ అట్లయితే సాతాను మనయొద్దకు రాకుండగా ఏమి చేయవలయును?

త॥ మనము దేవుని ప్రేమించి ఆయన ఆజ్ఞలను గైకొనుటయే సాతాను మనయొద్దకు రాకుండా చేయుట.

కు॥ అట్లయిన నేనుకూడా సాతాను నాయొద్దకు రాకుండా ప్రయత్నించి దేవుని ఆజ్ఞలను గైకొనెదను:—

ఒక రాజుగారి ఆజ్ఞ

పూర్వము ఒక రాజు గలడు. ఆయనయొద్ద చాలమంది మంచి మంత్రులు ఉండిరి. వారిలో ఎవడు తనకు బాగుగ లోబడునో తెలిసికొనవలెనని రాజుగారు కోరిరి. గనుక ఒకనాడు సభలో తన కిరీటములోని మంచి రత్నము ఒకటి తీసి తన ధనమును చూచు మంత్రిని పిలిచి, "ఓ మంత్రీ! దీనివిషయము నీవు ఏమి తలంచుచున్నావు?" అని అడిగెను. అప్పుడు మంత్రి,—"మహాప్రభో! మీ రత్నములన్నిటిలో ఇది చాల మంచిది" అనెను.

రాజు—“సరేగాని దీని నలగగొట్టుము” అని అడిగెను.

మంత్రి—“స్వామీ! ఏమన్నారు? నలగగొట్టుమని అన్నారా? ఒక చిన్న రత్నము కనుపడకపోతే నాకు నెమ్మది ఉండదే. ఇంత మంచిదానిని నేను ఏలాగు పాడుచేయ గలను. దయచేసి క్షమించండి” అనెను.

రాజు: “ఇట్టి మంచి సేవకులు గలిగిన నేను చాల ధన్యుడను.” అని మరియొక మంత్రినిజూచి “ఓ మంత్రీ! దీని విలువ ఎంత?” అని అడిగెను.

మంత్రి, “రాజా, మీ రాజ్యములో సగము పైదు అంత ఉండును.” అనెను.

రాజు “దీని నలగగొట్టుము”

మంత్రి “అబ్బా దీని ముట్టుకొన్నయెడల నేను చచ్చినట్లే—అంత విలువగలదాని నేను ఎక్కడనుండి తేగలను, నావలనకాదు. క్షమింపగోరుచున్నాను” అనెను. రాజుగారు ఈలాగున మంత్రులను అందరిని అడిగెను. ఏ ఒకడును ఆ పని చేయుటకు పూనుకొనలేదు. గాని ఒకడు దాని తీసికొని, ఒక పెద్ద రాతిమీద పెట్టి మరియొక రాతితో కొట్టి ఒక్క క్షణములో పిండిచేసెను. ఆ పని చూచినవారందరు చాల ఆశ్చర్యపడిరి “అలాగు ఇంతమంచి రత్నమును పాడుచేయుట మంచిదికాదు” అని పెద్దగా అనిరి. గాని రాజు బిగ్గ

రగా "పోయకొండి, 'రాజుగారి ఆజ్ఞ, రాజ్యములో నున్న శ్రేష్ఠమైన రత్నములకంటె అనేకరెట్లు విలువగలది' అని ఇతడు మీకు బుద్ధిచెప్పుచున్నాడు" అని వానిని మెచ్చుకొనెను.

"లోబడుట అన్నిటికంటె ప్రధానము"

ప్రకృతి పాఠములు

4-వ పాఠము

పువ్వుల వాసన

పువ్వుల రంగులును, ఆకారములును కంటికి రమ్యముగా నుండును. గాని పువ్వుల వాసన మన ముక్కులను ఎంతగా సంతోషపెట్టును! గులాబిపువ్వు వాసకగానే చేతులు మొట్టమొదట ముక్కుదగ్గరకేగగా దానిని తీసికొని వెళ్లును. పువ్వుల రంగులనుజూచి మెచ్చుకొనలేనివా రుండవచ్చును. వాటి వాసనను చూచి మెచ్చుకొననివారు గలరా? పుష్పములు మన నేత్రములకు మాత్రమేగాక మన ముక్కులకును తృప్తి కల్గించి మనలను సంతోషపరచుచున్నవి.

చెట్టుయొక్క రసముతో చేయబడునది పువ్వుల రంగు మాత్రమేకాదు. వాసనయు దానివలననే కలుగుచున్నది. ఎంత చిత్రము! ఒక్కదానితోనే రెండు విధములగునవి చేయ



బహుమున్నవి. గులాబిపువ్వును చూడుము. దాని, కెట్టి మంచి వాసన గలదు! ఎంతకాలమువరకు అది యుండును! ఆ చెట్టు నందలి రసముతీసి పువ్వుకలెనే మంచి వాసన కొట్టునేమో చూడుము. ఎంతమాత్రమును లేదుగదా. మంచివాసననిచ్చు ప్రతి పువ్వును, ఒక చిన్న యంత్రశాలయని చెప్పవచ్చును.

కొన్ని పువ్వులకు మంచి వాసనగలదు గాని మరి కొన్నిటికి బొత్తిగాలేదు. గులాబి, మల్లె, సంపంగి మొదలైనవాని కెట్టి వాసన గలదో చూచితిరా! బయట చెట్టుమీద నుండు నప్పుడు మంచి వాసన కొట్టు పువ్వులు కొంచెపు సేపటివరకు

గదిలో నుంచినయెడల ఒక విధమైన కంపుగొట్టును. అప్పుడు వాటిని వాసనచూడ యిష్టము పుట్టదు.

కంటికి బహు చక్కగా కనిపించు పుష్పాలకు కొన్నిటికి వాసన కొద్దిగానుండును. గాని కొన్నిటికి రంగు ఎంత బాగుండునో వాసనయు అంత బాగుగానుండును. గులాబి పుష్పయొక్క రంగుగాని వాసనగాని ఇష్టములేని దెవ్వరికి? మల్లె పుష్పాలు తెల్లనివైనను అందమైనవి కావా? వాటి సువాసన మరి దేనికున్నది?

పుష్పాలన్నిటికి ఏదో ఒక తరహా వాసన కొద్దిగానో గొప్పగానో లేకపోలేదు. ప్రతి పుష్పానకు ప్రత్యేకమైన వాసన గలదు. పుష్పాను చూడజాలక పోయినప్పటికి, వాసనచూచి ఏది ఏ పువ్వో చెప్పవచ్చును. గనుక ఒక పూలతోటలోనికి బోయినపక్షమందు అనేక రకములగు వాసనలు గుప్పు గుప్పున కొట్టి బహు ఆనందము కలిగించును.

బహు మంచి వాసన పదార్థములని పేరుపొందిన అత్తరు పన్నీరు మొదలగునవి పుష్పాలనుండి తీయబడినవే. పుష్పాలను నీళ్లలో వేసి కాచి బట్టీ దింపుటచేత పన్నీరు తీయుదురు.

అత్తరు తీయుటను గూర్చి ఒక చక్కని కథను చెప్పుదురు. చాలకాలము క్రిందట ఇండియా దేశమును ఏలిన చక్రవర్తి యగు షాజిహాను అనువాడు రాజ్యమునకు వచ్చినతరువాత

ఆయన వివాహ మహోత్సవము మరల జరిగెను. అప్పుడు వచ్చినవారందరు విశేషముగా గులాబినీటిని (పన్నీరు) మీద జల్లుకొనిరట. ఈ నీరు కాలువలు కట్టి రాజమందిరమునకు సమీపముననున్న నదిలోనికి పారెను. రెండవనాటి ఉదయమున పాదుషా తన భార్యతో ఏటి యొడ్డున షికారు చేయుచుండగా, అతని భార్య నూర్జహాన్ మహల్ నీటిలో తేలుచున్న చమురును చూచి, పుల్లను దానిని తడిపి వాసన చూడగా, అది బహు మంచి వాసన కొట్టెనట. అప్పటినుంచి అత్తరు చేయు విధమును కనుగొనిరని చెప్పుదురు.

పుష్పములు దేవునివలన మనకు ఇయ్యబడిన దానములలో బహు శ్రేష్ఠములైనవి. వీటి నిచ్చినందుకు మనము దేవునికి వందనములు చెల్లించవలెను.

సణుగుడుగాడు

శాంతమ్మ నెమ్మదిగా నుండునప్పుడు నిజముగా శాంతముగా నుండునదిగాని, తనకు కావలసినది ఇయ్యనప్పుడు, అబ్బో ఏమని చెప్పవలెను ఆమె సంగతి?

ఒకనాడు శాంతమ్మ మంచముమీద పడి ఊరక గొణుగుచుండెను. తల్లి చుట్టు చూచి



"అమ్మో, ఆ పాడువానికి ఎట్లా వచ్చినాడు! తలుపు వేసే ఉన్నవి. కిటికీలు మూయబడి ఉన్నవి. అయినప్పటికి వాడు లోపలికి వచ్చినాడు." అనెను.

శాంతమ్మ: "ఎవరమ్మా వాడు? ఇంటిలోకి వచ్చినాడా? ఏమయినా దొంగిలించెనా?"

తల్లి: (విచారముతో) "అవును. చాల ఎత్తుకొని పోయి నాడు. వాని పేరు సణుగుడుగాడు వాడు నాచిన్నిబిడ్డ ముఖము దగ్గరకు వచ్చి చక్కని చిరునవ్వులు తీసికొనిపోయి, నోసటిమీద లోతు గీతలుంచి, ముఖము వికారముచేసి నాలుక బయటకు వచ్చునట్లు చేసినాడు. చాల సంతోషముగా కనబడు నా బిడ్డ ముఖమున ఎవరును గుర్తింపకుండు నట్లు, మార్చివేసి పాడుచేసినాడు." అనెను.

శాంతమ్మ "అమ్మా! నీవు నన్ను వెక్కిరించుచున్నావు" అని నిజముగానే ఏడ్చెను.

తల్లి, "అయ్యయ్యో, మనము జాగ్రత పడనియెడల, కన్నీళ్లు కాలువలు కూడ వచ్చును. శాంతీ, త్వరగా పరుగెత్తి తలుపుతెరువుము. అప్పుడు వాడు పారిపోవును" అనెను.

శాంతమ్మ పరుగెత్తి తలుపుతెరచెను. అప్పుడు శాంతమ్మ ముఖముమీద చల్లని గాలి కొట్టి ఆమె దుఃఖమును మరపించెను. ఆమె తిరిగి నవ్వుచు వచ్చి, అమ్మా వానిని తరిమివేసినాను. వీలైతే ఇకమీద వాని నెన్నటికి రానియ్యను అని చెప్పెను.

బహుదూరప్రయాణముచేసిన పిల్లి



ఒక యాంగ్లేయ స్త్రీ తన కాపుర స్థలముగు క్యాడికాఫ్ అను పట్టణమునుండి రిపన్ అను పట్టణమున తన తండ్రి గారి గృహమునకు రయిలుబండిమీద వచ్చెను ఆమె నాలుగు సంవత్సరములనుండి పెంచుచుండిన యొక నల్లపిల్లి నొక బుట్టలోబెట్టి దానిని తన తండ్రిగారింట నుంచవలయునని తెచ్చెను ఒక దినము జరిగినతర్వాత తన యజమానురాలు రిపన్లో నుండియున్నను ఆ మార్జాలముమాత్రము కనపడ

ఉండగ నెచ్చటికో పోయెను యజమానురాలు వెతికెను కాని యుండి కనపడలేదు, దర్యాప్తుచేయగా వారి గృహమునకు సమీపమునందున్న రయిలుమార్గముదగ్గర జూచితిమని కొందరు చెప్పిరి. తర్వాత పదిదినములు కాపిల్లి తిరిగి కాడికాఫ్ కు వచ్చినని యుత్తరము వచ్చెను. వచ్చినప్పుడు పిల్లి ఇక్కిలి చిక్కిపోయి నీరసపడి యుండెను గోళ్ళన్నియు అరిగిపోయెను పాదములయందున్న మాంసములకు గాయములు తగిలెను కాడికాఫ్ రివర్ పట్టణములకు మధ్య దూరము 250 మయిళ్ళు ఉన్నది కాబట్టి మొత్తముమీద ది 1-కి 30 మయిళ్ళ చొ॥ ఆ పిల్లి నడచివచ్చియుండినట్టు తోచుచున్నది. ఆ పొలములు గట్లముగా నడచివచ్చెనో లేక రయిలుమార్గము వెంబడి వచ్చెనో లేక రయిలుబండిలో దూరి వచ్చెనో స్పష్టముగా తెలియక పోయినను పిల్లి తిరిగి గృహము చేరినప్పుడు ఇక్కిలి చిక్కిపోయి యుండెను. మార్గమునందు శరీరముమీద పడిన ధూళి మొదలగువానిచే గలిగిన మరకలు నిలిచియుండెను గృహమునకు వచ్చినతర్వాత శీఘ్రముగానే తిరిగి దానికి బలము వచ్చెను ఇట్టి యాదృచ్ఛికమును పిల్లులెట్లు చేయగలుగుచున్నవో తెలియదు.

"రవి"

బైబిలు పిల్లలు

సేతు

ప్రియ పిల్లలారా! ఇప్పటికి మనము వేదగ్రంథమందలి ఇద్దరు బాలుర గురించి తెలిసికొని యుంటిమి. ఈ పర్యాయము మరియొక బాలుని గురించి నేర్చుకొందము. మన వేదగ్రంథమందలి ఈ బాలుని గూర్చి విశేషముగా చెప్పబడలేదు. గాని మనకు, ఉన్న కొంచెము చదివిన అనేక విధములుగా మంచివారము బ్రతుకుటకు సాయపడును.

పాపము! క్రూరుడగు కయీను తన మంచి తమ్ముడగు హేబెలును చంపెను గదా! హవ్వమ్మ ముద్దుల కొమరుని తలచి తలచి ఎంతగా ఏడ్చెనో నేవ్రాసి తెలుపలేను! తల్లి విచారమును చూడలేక "ఇంతకాలము బ్రతికి మరదృష్టురాలనగు నన్ను దైవము తీసికొనక, నా చక్కని బిడ్డను ఎందుకు తీసికొనెను" అని పరిపరివిధముల వాపోయుచు ఆహారము నిద్రలుమాని గుండె బ్రద్దలగునట్లు అంగలార్చుచు నేలపై బడు మనము చూచుచు వారి ఏడ్పు వినుచునే యున్నాము గదా! [illegible] దుఃఖ [illegible] కయీను [illegible] [illegible]

ఇట్లు పుత్రదుఃఖము చేత కొంతకాలము గడిపిన మన హవ్వమ్మ దుఃఖము దైవము చూడలేక, అంతా ఆ బేలును పోలి యున్న మిగుల అందముగల బాలుని దయచేసెను. అంత హవ్వమ్మ "కయీను చంపిన ఆబేలునకు బదులు ప్రభువు నాకు ఈ బాలుని ఇచ్చెనని" అనుకొని వానికి సేతు అని పేరిడియె.

సేతు కయీనువంటివాడు కాడు. ఇతడు ఎదిగినకొలది, అమ్మదగ్గర అచ్చట ముచ్చటగా దిరుగుచు, ఆమె చెప్పినట్లు వినుచు, చిన్న చిన్న పనులచేయుచు, ఆమెకు సహాయము చేయుచు, ఆమెను సంతోషపరచువాడు. పగలంతయు పొలములో పనిచేసి సాయంత్రము మిగుల ఆయాసపడి వచ్చిన తండ్రి చెంతజేరి, సేతు ముద్దుమాట్లాడి తండ్రి అలసట తీసివేసేవాడు. ఇట్టి మంచిబాలుని గలిగిన ఆదాము హవ్వ సంతోషమెంతయని నేచెప్ప వీలుకాదు. అనేక తుంటరి బిడ్డలున్న తల్లికన్న మంచిబాలుని కలిగియున్న తల్లియే తల్లి! మనమును మన మంచినడతవలన మన తల్లిదండ్రుల సంతోషపరచుచున్నామా? అట్లయిన ఎంత మంచిది!

సేతు పెద్దవాడగు కొలది మంచిగుణములు కూడా వాని యందు వృద్ధియగుచుండెను. ఇతడు పెద్దవాడై, పెండ్లిచేసికొనెను. దేవుడు అతనికి అనేక బిడ్డలను దయచేసెను. "మంచిచెట్టున మంచిఫలములు ఫలించును" అని అలనాడు

మన మంచి బోధకుడును, రక్షకుడును అగు యేసయ్య చెప్ప లేదా? «యథాపితా తథాసుతా» అను లోకోక్తి ప్రకారము సేతునకు మంచిబిడ్డలు కలిగిరి. వీరు మన సత్యవేద గ్రంథమున «దేవపుత్రులు" అని పిలువబడిరి. ఇక ముందునకు సేతు సంతానమునకు సంబంధించిన వారినిగురించి నేర్చుకొందము.

బాలమిత్ర టపా

ఎల్లప్పుడును సత్యమునే పలుకుము

ఒక పూరియందు ఒక తల్లియును కుమారుడును నివసించుచుండిరి. ఆమె తన కుమారునికి యెల్లపుడును సత్యమునే పలుకవలయునని చెప్పుచుండెను. కడపట ఆమె చనిపోవునప్పుడుకూడను అతడు కప్పుకొనెడి దుప్పటిలో 40 రూపాయలు పెట్టి దానిని భద్రముగా కుట్టివేసి అతనిని పిలిచి కుమారుడా నేను దీనిలో 40 రూపాయలుంచియున్నాను. నీవు ఎల్లప్పుడును సత్యమునే పలుకుము అని చెప్పి చనిపోయెను. ఆటుపిమ్మట వాడు తన దుప్పటిని యెత్తుకొని వేరేయూరికి వెళ్లుచుండగా కొందరు దొంగలు అతనిని చూచి, అరే యెవడురా నీవు! నిలబడు. అని వారు అరువగా

వాడు నిలిచెను. వారు అతనిదగ్గరకు వచ్చినపుడు, ఆరే నీ దగ్గర యేమి ఉన్నది మాకు చెప్పుము." అని యనగా, వాడు నా దగ్గర 40 రూపాయలు ఉన్నవి అనెను. అందుకు వారు, యేమిరా మాదగ్గర తమాషాచేస్తావా యని అడిగి, యెవని దగ్గర అయినా డబ్బు ఉంటె చెప్పుతారా? ఎక్కడ మాకు చూపుము అని చెప్పగా వాడు 40 రూపాయలు దుప్పటిలో యుండుట చూపించగా అందుకు వారు ఆరే మేము అడిగిన తోడనే నీవు నిజము చెప్పుటకు కారణమేమి. మాకు చెప్పుము. అని వారు అడిగిరి. వాడు మాతల్లి నాకుమారుడా! నీవు ఎల్లప్పుడును సత్యము నే పలుకవలెను అని చెప్పినది. మరియు నేను ఆమెకు సత్యమునే యెల్లప్పుడును పలికెదను అని మాట ఇచ్చియున్నాను గనుక నేను ఈలాగు చెప్పితిని అని చెప్పినందుకు వారు చాలా సంతోషపడి, వాని డబ్బును వానికి మరల ఇచ్చివేసి వారు మేమును యెల్లప్పుడును సత్యమునే పలికెదము అని చెప్పి వెళ్లిపోయిరి. మనము యెంత కష్టము వచ్చినను సత్యమునే పలుకవలెను.

ఇట్లు మీ ప్రియమిత్రు
[illegible], సూరన్న
అనంతపురం



మనలను పరిపాలించెడు చక్రవర్తియు, చక్రవర్తినియు,

వారి ఆర్గురు బిడ్డలును